క్లుప్తంగా

ఆసుపత్రిలో పింఛన్ పంపిణీ



ఆసుపత్రిలో పింఛన్ అందిస్తున్న వలంటీర్ శివపార్వతి

వీరపునాయునిపల్లె : గాంధీ జయంతి సెలవు దినమైనా పులివెందుల పట్టణంలోని డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అంకిరెడ్డి రామలక్షుమ్మకు మండలంలోని గంగిరెడ్డిపల్లెకు చెందిన వలంటీర్ నర్రెడ్డి శివపార్వతి ఆసుపత్రికి వెళ్లి పింఛన్ అందజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు వలంటీర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా గొడుగుల ఉత్సవం



వేపరాల గ్రామంలో గొడుగుల ఉత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

జమ్మలమడుగు రూరల్ (మైలవరం): మైలవరం మండలంలోని వేపరాల గ్రామంలో గొడుగుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల క్రితం అమ్మవారి జ్యోతుల ఉత్సవాన్ని గ్రామ ప్రజలు నిర్వహించారు. సోమవారం 3 రోజులు కావడంతో గొడుగుల ఉత్సవాన్ని జరిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

కమలాపురం : ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మంగళవారం కమలాపురం పట్టణంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి రానున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2022–23 ఎస్‌ఎస్‌సీ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు వర్కాస్ ఆటో మొబైల్ షోరూం యాజమాన్యం బహుమతులు ప్రదానం చేస్తోంది. ఈ బహుమతులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించనున్నారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగే మండల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్ల సమావేశానికి హాజరవుతారన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తాత్కాలిక పద్ధతిలో అతిథి అధ్యాపకులుగా పనిచేసేందుకు పీజీ, నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హత, అనుభవం ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీషు, మ్యాథమాటిక్స్ సబ్జెక్టులను బోధించేందుకు అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో బుధవారం ఉదయం 10 గంటలకు డెమోకు హాజరుకావాలన్నారు.

ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని నిడుజివ్వి గ్రామంలో తన నివాస గృహంలో ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎమ్మెల్యేకు సమస్యలు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ఇంటి వద్దకు అందించే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ ప్రవేశ పెట్టారని చెప్పారు.

రెడ్డి సొసైటీకి రూ.50వేలు వితరణ



చెక్కును అందజేస్తున్న అరవిందనాథరెడ్డి

సింహాద్రిపురం : సింహాద్రిపురం మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు, రైతు సలహామండలి చైర్మన్ వెన్నపూస అరవిందనాథరెడ్డి రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ చేసిన సేవలను గుర్తించి తనవంతు సాయంగా రూ.50వేలను వితరణగా అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు యర్రపురెడ్డి సురేంద్రరెడ్డి రూ.50వేల చెక్కును స్వీకరించారు. నియోజకవర్గ కన్వీనర్ ఒంటెద్దు నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి

పులివెందుల టౌన్ : పాతమార్కెట్‌లో నిర్మాణం చేపడుతున్న షాపింగ్ కాంప్లెక్స్ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన షాపింగ్ కాంప్లెక్స్ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్సిపల్ డీఈ సురేంద్ర, కౌన్సిలర్ కోడి రమణ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని నడివూరులో వినాయకుడి నిమజ్జనం ఊరేగింపులో జరిగిన అపశ్రుతిలో గాయపడిన ఐదుగురు చిన్నారులకు ఉత్సవ కమిటీ మెరుగైన వైద్యం అందిస్తోంది. జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి గాయపడిన చిన్నారులు కొలుకునే వరకూ అన్ని ఖర్చులను ఉత్సవ కమిటీ భరించాలని సూచించారు.

బాపూ బాట అనుసరణీయం

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్రాపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని వక్తలు పేర్కొన్నారు.

–సాక్షి నెట్‌వర్క్



పులివెందుల టౌన్: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు

పులివెందుల టౌన్ : మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వారి చిత్రపటాలకు వైఎస్సార్ సీపీ నేత, మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డితోపాటు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిషోర్, కొండ్రలావ్, కాంతమ్మ, రాము, రంగనాయకులు, కో ఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, మెప్మా సిబ్బంది, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు సిద్ధయ్య, కృష్ణమూర్తి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ఫుడ్‌సైన్స్ కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్‌ఎస్ బేగ్ మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు

పులివెందుల రూరల్ : పట్టణంలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సూర్యనారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మార్కెట్‌యార్డులో చైర్మన్ చిన్నప్ప ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి, భారత మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రసూల్ ఆధ్వర్యంలో, కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో జేఎన్‌టీయూ కళాశాల సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు, ఆలయాల మాజీ చైర్మన్లు వెంకటసుబ్బయ్య, శేఖర్‌రెడ్డి, ఈశ్వరయ్య, హనుమంతనాయుడు, గంగిరెడ్డి, అమీర్, రవి పాల్గొన్నారు.

వైఎస్సార్ వివేకానంద డిగ్రీ కళాశాలలో..

వేంపల్లె : స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సంబరాలను ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత, ఆత్మనిర్భరత, సర్వమత సమానత్వం, శాంతి, మానవతావాదం లాంటి అనేక లక్షణాలను పుణికి పుచ్చుకున్న నిగర్వి గాంధీ అని కొనియాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఓబుల్‌రెడ్డి ,కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర మాట్లాడారు. స్వచ్ఛతపై అవగాహన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజారెడ్డి, ప్రవల్లిక, ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ మహేష్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

అమ్మవారిశాలలో..

వేంపల్లెలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల జయంతి వేడుకలను నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీవాసవి కల్యాణ మండపం, అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులతోనే సమాజ మార్పు

వేంపల్లె : సమాజమార్పు విద్యార్థులతోనే మొదలవ్వాలని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ సంధ్యారాణి పేర్కొన్నారు. సోమవారం ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ రత్నకుమారి, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ మధుసూదన్, అధికారులు రమేష్, విశ్వనాథరెడ్డి, వివేక్, దీప్తి, అసోసియేట్ డీన్ రాఘవరెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

అంజన్ యువజన సంఘం అధ్యక్షుడు , మాజీ ఉప సర్పంచ్ అంజి ఆధ్వర్యంలో వల్లూరులోని గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. స్థానిక ప్రభుత్వ బాలుర వసతి గృహంలో ఆర్‌ఎస్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్‌తో పాటు పలువురు సభ్యులు గాంధీజీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ క్రిష్టప్ప, ఉత్తమ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రమణారెడ్డి, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ ఆశయ సాధనకు అంకిత భావంతో పనిచేయాలని వేంపల్లె సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక గ్రామ పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువనేత కసిరెడ్డి ఆదినారాయణరెడ్డి, వార్డు సభ్యులు అంజి, బికారి, బండల షుకూర్, సునీల్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ నాగేశ్వరరెడ్డి, మార్కెట్‌యార్డు సిబ్బంది శ్రీనివాసులరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం జగన్‌తోనే సాధ్యం

జమ్మలమడుగు : గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమైందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పాత్రను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రాలు అభివృద్ధి.. ఆ తరువాత దేశం అభివృద్ధి చెందుతుందని గాంధీ కలలు కనేవారన్నారు. నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, వేణుగోపాల్, యోబు పాల్గొన్నారు.

జీవిత బీమా సంస్థ కార్యాలయంలో..

జమ్మలమడుగు రూరల్ : స్థానిక జీవిత బీమా సంస్థ కార్యాలయంలో జీవిత బీమాసంస్థ ఉద్యోగులు, ఏజెంట్లు గాంధీ చిత్ర పటానికి నివాళులర్పించారు. అసిస్టెంట్ మేనేజర్ వెంకటకృష్ణారెడ్డి, లియాఫీ యూనియన్ నాయకులు గోపాల్‌రెడ్డి, సుధాకర్ గుప్త, విశ్వేశ్వరయ్య, జింకా శేఖర్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ కార్యాలయంలో..

స్థానిక పెన్షనర్స్ కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగులు గాంధీజీ చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు పొన్నారి దస్తగిరి, అధ్యక్షుడు దేవదానం పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ అహింసా మార్గంలో పోరాడి తెల్లదొరలను తరిమికొట్టిన మహనీయుడు గాంధీ అన్నారు. కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ పి.జగన్నాథ్‌లు గాంధీ చిత్ర పటానికి నివాళులర్పించారు.

ఆర్టీపీపీలో..

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు(ఆర్టీపీపీ)లో ప్రాజెక్టు కాన్ఫరెన్స్ కార్యాలయంలో వెల్ఫేర్ ఆఫీసర్ చార్లెస్ అధ్యక్షతన గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. ఆర్టీపీపీ ఇన్‌చార్జి సీఈ సోమశేఖర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో..

కమలాపురం : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ మండల, టౌన్ కన్వీనర్లు ఉత్తమారెడ్డి, బాల గంగాధర్‌రెడ్డిలు మాట్లాడుతూ గాంధీజీ ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, సుధా కొండారెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నిఖిల్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, విజయేంద్రారెడ్డి, మైసూరారెడ్డి, సుబ్బన్న, సురేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఉన్న గాంధీ విగ్రహానికి మున్సిపల్ పాలకవర్గం, కార్యాలయ సిబ్బంది, గ్రేటర్ వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘం, ఏపీయూడబ్ల్యూజే కార్యవర్గ సిబ్బంది పూల మాల వేసి నివాళులర్పించారు. అమ్మవారిశాలలో గాంధీ జయంతి నిర్వహించారు.

చెన్నూరు : మహాత్మా గాంధీ మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఎంపీటీసీలు సాదక్ అలీ, చంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎన్ చంద్రారెడ్డి, శాస్త్రి పాల్గొన్నారు.



జమ్మలమడుగు: గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఎర్రగుంట్ల:వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ నివాళి దృశ్యం



కమలాపురంలో..



చెన్నూరులో..



సింహాద్రిపురంలో..

కార్యకర్తలకు జగనన్న భరోసా



వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

లింగాల : లింగాల మండలం చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌పై ఉన్న వైఎస్సార్ లేక్వ్యు రెస్టారెంటులో సోమవారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కార్యకర్తకు జగనన్న భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత వైఎస్సార్ లేక్వ్యు గెస్ట్‌హౌస్ పార్కులో ఉన్న మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని 19 పంచాయతీలలోని గ్రామాలకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ప్రతి నాయకుని, కార్యకర్త సమస్యలు వింటూ వారు అందిస్తున్న వినతిపత్రాలను స్వీకరిస్తూ వారికి తామున్నామంటూ భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి, జెడ్పీటీసీ పుష్ప, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, ట్రాన్స్‌కో డీఈ శ్రీకాంత్, నీటిపారుదలశాఖ ఎస్ఈ మల్లికార్జున రెడ్డి, ఈఈ రాజశేఖర్, ఏఈలు ప్రదీప్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ఎంపీడీఓ సురేంద్రనాథ్, డిప్యూటీ తహసీల్దార్ త్రిభువన్‌రెడ్డి, హెచ్‌ఓ రాఘవేంద్రారెడ్డి, ఏఓ రమేష్, కడప వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ కన్వీనర్లు సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, పార్నపల్లి మాజీ సర్పంచ్ మోదుపల్లి రమేష్, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలి



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ బాలస్వామి, చైర్మన్లు

పులివెందుల రూరల్ : విద్యార్థులు ఇష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని మున్సిపల్, మార్కెట్‌యార్డు చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప అన్నారు. సోమవారం పట్టణంలోని నగరిగుట్టలో ఎస్సీ–1, ఎస్సీ–2 వసతి గృహాల్లో 300 మంది విద్యార్థులకు జునపాల్ వరహాల్ వినోద్‌కుమార్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన వైఎంసీ సంస్థ జునపాల్ బాలస్వామి, ఫౌండర్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాదృక్పథం అలవరచుకుని ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయ సహకారాలు అందించాలన్నారు. ట్రస్టు ద్వారా వందలాది మంది విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు పెద్దపీట వేశారన్నారు. విద్యకు పేదరికం అడ్డుకాకూడదని, ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చి కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో కడప జియోన్ కాలేజ్ డైరెక్టర్లు ఐజక్ రాజారత్నం, ఐజక్ పద్మాకర్, నల్ల శ్రీనివాసులు, ఏఎస్‌డబ్ల్యూ రామాంజనేయులు, వార్డెన్‌లు ప్రసాద్, గణేష్‌బాబు, విక్టర్, రవి, కౌన్సిలర్లు కిశోర్, సిద్ధయ్య, డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవ అవగాహన ర్యాలీ



స్వచ్ఛతాహి సేవా ర్యాలీని ప్రారంభిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు

పులివెందుల టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి సోమవారం స్వచ్ఛతాహి సేవా ర్యాలీని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్‌లు జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, లయోలా ఎన్‌సీసీ విద్యార్థులు, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిషోర్, ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, నూర్‌బాషా సంఘ నాయకుడు రసూల్ పాల్గొన్నారు.

యూసీఐఎల్ కాలనీలో స్వచ్ఛతాహి సేవా

వేముల : తుమ్మలపల్లె యురేనియం కర్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులు వారు నివసించే యూసీఐఎల్ కాలనీలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని ప్రాజెక్టు జీఎం ఎం.ఎస్.రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిల్లు డీజీఎం సుమన్ సర్కార్, గనులు డీజీఎం కిశోర్ భగత్, చీఫ్ మేనేజర్ ఛటర్జీ, అసిస్టెంట్ కమాండెంట్ హుస్సేనియా, పర్సనల్ మేనేజర్ నాయక్, ఎస్‌పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

జమ్మలమడుగు రూరల్: బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని సీడీపీఓ రాజేశ్వరి దేవి అన్నారు. సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని కన్నెలూరు గ్రామంలో బాల్య వివాహం జరుగుతోందని సమాచారం రావడంతో జిల్లా బాలల పరిరక్షణ యూనిట్ కౌన్సిలర్ జి. మహేష్, సీడీపీఓ సూపర్‌వైజర్ గౌసియా గ్రామాన్ని సందర్శించి వివాహాన్ని అడ్డుకున్నారు. అనంతరం తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అవగాహన కల్పించారు.

నేడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

కమలాపురం : కమలాపురం పట్టణ పరిధిలోని జెడ్పీ బాలికల హైస్కూల్‌లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ రాజశేఖర్ తెలిపారు.

నేడు అంకాలమ్మ గూడూరులో..

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మ గూడూరులో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీఓ కృష్ణమూర్తి తెలిపారు.

ఇల్లూరులో రెండవ రోజు కొనసాగిన నిరసన

ఎర్రగుంట్ల : ఇల్లూరు గ్రామంలో పెన్నానది నుంచి ఇసుకను తరలించవద్దంటూ గ్రామస్తులు సర్పంచ్ వెంకట క్రిష్టారెడ్డి తనయుడు దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో రెండో రోజు సోమవారం నిరసన తెలిపారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రేపు రైతులకు శిక్షణ

ప్రొద్దుటూరు : మండలంలోని తాళ్లమాపురం గ్రామంలో ఈనెల 4న ఉదయం 9 గంటలకు పశువులలో పునరుత్పత్తి ఫలదీకరణ శిబిరం, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.వైకుంఠరావు తెలిపారు. పశుధన్ జాగృతి అభియాన్, పశుసంవర్ధకశాఖ వారి ఆర్థిక సాయంతో, ఎస్వీ పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కార్యక్రమం ఉంటుందన్నారు.